# Medical Camp Conducted at Dravidian university & Kodathanapalli , Gudupalli Mandal

08.04.2018

శ్రీ సత్యసాయి సేవా సంస్థలు చిత్తూరు జిల్లా వారి ఆధ్వర్యంలో ద్రావిడ విశ్వవిద్యాలయం బాలికల హాస్టల్‌లో, గుడుపల్లె మండం కొడతనపల్లె గ్రామంలో వైద్య శిబిరం మొబైల్ మెడికల్ వ్యాన్‌తో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కొడతనపల్లెలో ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు, వారి సతీమణి ఆచార్య దేవకి గారు ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపులో భాగంగా డా.శాంతి గారు ద్రావిడ విశ్వవిద్యాలయంలోని బాలికలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయ విద్యార్థినీలు 140 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అదేవిధంగా కొడతనపల్లె గ్రామంలో 105 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 25 రకాల వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు వరప్రసాద్, డాక్టర్లు సునీల్, డా.సుదర్శన్, డా.షీల, రామ్మోహన్‌రావు, సంస్థ జిల్లా యువత కోఆర్డినేటర్ వెంకటరమణ, కుప్పం కోఆర్డినేటర్ సత్తివేలు, కుప్పం కన్వీనర్ నాగేంద్రకుమార్, జిల్లా సేవాదల్ కోఆర్డినేటర్ డా॥యశోద తదితరులు పాల్గొన్నారు.




AGASTYA
OPERATION
VASANTHA CENTER
KODATHANAPALLI


చిత్తూరు జిల్లా

